18-03-2025
మంగళవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

ప్రభాత

# జయభేరి


ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 178 | పేజీలు : 8 | వెల : 4


ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి






నేడు SHINE U AXIS CHIT FUND(Pvt Ltd)లో చేరండి
అధిక వడ్డీ నుండి విముక్తి పొందండి
NO AUCTION -only commitment Chits
we give Pvt chits 5 Lakhs chits/ 10 Lakhs chits/ 25 Lakhs Chit/ 50 Lakhs Chits (cheque and promissory note) Govt Employees/ Pvt employees/ Business people's own house in Hyderabad
చిట్స్ పేమెంట్ బిజినెస్ వారు రోజువారీ చెల్లింపు చేసే అవకాశం ఉంది
Chits Payment Business people's possibility to make daily payment
హైదరాబాద్ లో సొంత ఇల్లు ఉన్నా కంపెనీ వారికి/ వ్యాపారస్తులకు/ ప్రభుత్వ ఉద్యోగులు/ ప్రైవేట్ ఉద్యోగులు వారికి ష్యూరిటీ లేకుండా (చెక్కులు మరియు ప్రామిసరీ నోట్ పై) 5 లక్షల చిట్స్/ 10 లక్షల చిట్స్/ 25 లక్షల చిట్స్/ 50 లక్షల చిట్స్ ఇవ్వబడును
9848962799

## ఐదు బిల్లులకు శ్రీకారం

- తెలుగు వర్సిటీకి సురవరం
- చర్లపల్లికి పొట్టి శ్రీరాములు
- నేచర్ క్యూర్ కు రోశయ్య

**జయభేరి, హైదరాబాద్, మార్చి 17:**

తెలంగాణ శాసనసభలో సోమవారం 5 కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఎస్సీ వర్గీకరణ బిల్లు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం, దేవాదాయ చట్ట సవరణ బిల్లులను తెలంగాణ అసెంబ్లీ లో ప్రవేశపెట్టారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఎస్సీ వర్గీకరణ బిల్లును, మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ రిజర్వేషన్ల బిల్లును, మంత్రి కొండా సురేఖ దేవాదాయ చట్టసవరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు. తెలుగు యూనివర్సిటీకి పొట్టిశ్రీరాములు పేరు తొలగించి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టగా.. ఆ బిల్లులపై కీలకంగా చర్చ జరుగుతోంది. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువ చేయడం లేదు, ఆయన ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలుగు

...మిగతాది 2 లో

### 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీ ఆమోదం

తెలంగాణ శాసనసభ కీలక బిల్లులను 17 మార్చి ఆమోదించింది. అన్నింటిలో ముఖ్యమైంది బీసీ రిజర్వేషన్ బిల్లు. దీంతో ఇప్పుడు ఈ బిల్లును కేంద్రానికి పంపించనున్నారు. అక్కడ ఆమోదం కోసం పార్టీలన్నీ ఐక్యంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రభుత్వం కోరింది. దీనికి బీఆర్ఎస్ ఓకే చెప్పింది. ఎప్పటి నుంచే పెద్ద చర్చకు దారి తీసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు సభ ముందుకు ప్రభుత్వం 17 మార్చి తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ పెడితే... ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రవేశ పెట్టారు. బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇదో చారిత్రాత్మక ముందడుగుగా

...మిగతాది 2 లో

## తప్పులు తెలుసుకుని పని చేస్తున్నాం



2 లో

తెలుగుదేశం పార్టీని 2004, 2019లో ఎవరూ ఓడించలేదని.. తన వల్లే పార్టీ ఓడిపోయిందని చంద్రబాబు అసెంబ్లీలో వ్యాఖ్యానించారు. కొన్ని పనుల చేయలేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరిగి ఓటమికి కారణం అయింది. ప్రజా సమస్యలను పరిష్కరిస్తే.. ఎప్పటికీ ఓటమి రాదన్నారు. 2004. 2019 రెండు సార్లు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఓడిపోయిన సంవత్సరాలు. రెండు సార్లు చంద్రబాబు సీఎంగా ఉన్నారు. 2004లో మూడో సారి టీడీపీ గెలుపు ఖాయమని అతి విశ్వాసంతో ఉన్నారు కానీ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఆ తర్వాత మళ్లీ రాష్ట్ర విభజన తర్వాత టీడీపీ అధికారంలోకి వచ్చింది. కానీ ఐదేళ్లు పరిపాలన తర్వాత మళ్లీ 2019 ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాజయం పాలైంది. తాము ఏం తప్పు చేశామని.. రాజధానిని నిర్మించడానికి పునాదులు వేయడమే కాకుండా.. పన్నులు పెంచకుండా పరిపాలన చేశామని.. అభివృద్ధి పరుగులు పెట్టించామని అయినా ఓడించారని చంద్రబాబు కొన్ని సార్లు ఆవేదన వ్యక్తం చేశారు.

## నేతల బాగోతాలు బయట పెడతా



2 లో

తెలంగాణలో రాజకీయాలు వెరైటీగా ఉన్నాయి. ఈ మధ్యకాలంలో నేతలు మీడియా కంటే చిట్ చాట్ కి ఎక్కువ ప్రయార్టీ ఇస్తున్నారు. దీని వెనుక కారణాలు ఏమైనా కావచ్చు. ముఖ్యంగా అధికార పార్టీ నేతలంతా ఓకే. చివరకు విపక్ష బీఆర్ఎస్ సైతం మీడియాతో చిట్‌చాట్‌కి ఎక్కువ ప్రయార్టీ ఇస్తోంది. తాజాగా అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు కేటీఆర్. గతంలో కేటీఆర్ కొత్త విషయాలు చెప్పేవారు. ఇలాంటి అలాంటిదేమీ లేదని అంటున్నారు. ఎప్పటి మాదిరిగా ఆయన అధికార పార్టీపై దుమ్మెత్తిపోశారు. ఎప్పటి మాదిరిగానే నేతలకు మూటలు పంపిస్తున్నారంటూ మాట్లాడే ప్రయత్నం చేశారాయన.




## ముదురుతున్న భాషా విధానం

2 లో

## రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కృష్ణా నీరుకు కేంద్రం నో

**జయభేరి, న్యూఢిల్లీ:**



కృష్ణా జలాల వినియోగంపై ఏపీ, తెలంగాణ మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వానికి కేంద్రం షాకిచ్చింది. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కృష్ణా నది నీటిని తరలించేందుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు నిరాకరించింది. ఫిబ్రవరి 27న నిర్వహించిన సమావేశంలో ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ రాయలసీమ ఎత్తిపోతల అనుమతుల దరఖాస్తుపై ఆక్షేపించింది. ఈ విషయాలను ఈఏసి తాజాగా స్పష్టం చేసింది. తెలంగాణకు చెందిన శ్రీనివాస్ గవినోల్ల నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) లో దాఖలు చేసిన కేసులో ఎన్జీటీ ఉత్తర్వులపై ఈఏసి చర్చించింది. పర్యావరణ శాఖ అనుమతుల కోసం దరఖాస్తు చేయడానికి ముందు ప్రాజెక్టుకు సంబంధించి ఎలాంటి పనులు చేయలేదని ప్రమాణ పత్రము సమర్పించాలని ఏపీ ప్రభుత్వానికి సూచించింది. రాయలసీమ ఎత్తిపోతలప్రాజెక్టు సంబంధిత పూర్తి ఆధారాలు, పునరుద్ధరణ విధానాలు, ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి ఫోటోలు జతచేయాలని

...మిగతాది 2 లో

## రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిపోతోంది



2 లో

ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు
పంప్డ్ స్టోరేజ్, ఫ్లోటింగ్ విద్యుత్ ప్రోత్సాహానికి చర్యలు
ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## మాకు ప్రజల శ్రేయస్సు ముఖ్యం

3 లో

## రాజీవ్ యువ వికాసం

**జయభేరి, హైదరాబాద్, మార్చి 17:**

రాష్ట్రంలోని అయిదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో 6 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం "రాజీవ్ యువ వికాసం" కార్యక్రమాన్ని చేపట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2 వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తో పాటు మంత్రి వర్గ సహచరులు, ఆయా రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు.

...మిగతాది 2 లో



▸▸ మొదటిపేజీ తరువాయి

## ఐదు బిల్లులకు శ్రీకారం

యూనివర్సిటీ పేరు మార్పు బిల్లుపై అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గతంలో సూచించారు. ఆయన ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం పరిశీలించి బిల్లు రూపంలో సభ ముందుకు తీసుకొచ్చింది. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నాం. రాష్ట్ర పునర్విభజన తరువాత గత 10 ఏళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. కొన్ని వర్గాలకు కొందరు నేతలు కొన్ని సామాజిక వర్గాల్లో అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర మంత్రి పదవుల్లో ఉన్నవారు ఇలా చేయడం సబబు కాదు. రాజకీయాలు, నాయకుల ఆలోచనలు ఎంత కలుషితం అయ్యాయో తెలియడం లేదు. గతంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నాం. అంటే ఇది దివంగత సీఎం ఎన్టీఆర్ ను అగౌరవపరిచడం కాదు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువ చేయడం లేదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆయన ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గతంలో సూచించారు. ఆయన ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం పరిశీలించిందన్నారు. బిల్లు రూపంలో సభ ముందుకు తీసుకొచ్చిందని గుర్తుచేశారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టినట్టు తెలిపారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నట్లు తెలిపారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలుంటే పరిపాలనలో గందరగోళం తలెత్తే అవకాశం ఉందన్నారు సీఎం. అందుకే యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నట్లు వివరించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదన్నారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని అన్నారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే ముమ్మాటికీ తప్పు అని అన్నారు ముఖ్యమంత్రి. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామని, చిత్తశుద్ధి ఉంటే కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అనుమతులు తీసుకురావాలన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు దివంగత రోశయ్య పేరు పెట్టుకుందామని, ఆయన సేవలను కీర్తించుకునేలా అక్కడ విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి మనం తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుగాంచిన ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నాం. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాం. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి దివంగత ప్రధాని పీవీ నరసింహారావు పేరును పెట్టుకున్నాం. ఇందులో భాగంగానే తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును మార్చుతూ సురవరం ప్రతాప రెడ్డి పేరు పెట్టుకుంటున్నాం. ఏపీలో ఉమ్మడి రాష్ట్రంలోని పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో కొత్తగా పేర్లు మార్చుకున్నాం. ఒకే పేరుతో రెండు రాష్ట్రాల్లో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనాపరంగా గందరగోళం నెలకొంటుంది. పాలనా ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు కొందరు కులాన్ని ఆపాదిస్తున్నారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం పెద్ద తప్పు. దేశాన్ని ఏకం చేయడంలో కీలకపాత్ర పోషించిన దేశ తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో గుజరాత్ లో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని నరేంద్ర మోదీ పేరు పెట్టారు. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి తప్పిదాలు చేయదు. ఇటీవల రీడిజైన్, అభివృద్ధి చేసుకుని ప్రారంభించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు మహనీయుడు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందాం. దీనిపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతి తేవాలి. హైదరాబాద్ లోని బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్ కు మాజీ సీఎం రోశయ్య పేరు పెడుతున్నాం. ఎన్నో పర్యాయాలు ఆయన ఆర్థిక మంత్రిగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య సొంతం. సీఎంగానూ ఉమ్మడి రాష్ట్రానికి సేవలు అందించిన రోశయ్యను కీర్తించుకునేలా నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయం తీసుకున్నట్లు' సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో స్పష్టం చేశారు.

## 42 శాతం రిజర్వేషన్లకు.. ఆమోదం

అభివర్ణించారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన చేపట్టి రిజర్వేషన్లు కల్పించే ఉద్దేశంతో పక్కా లెక్కలతో సభ ముందుకు బిల్లు తీసుకొచ్చామని వివరించారు. అన్ని పార్టీలు దీన్ని ఉద్దేశాన్ని గ్రహించి బిల్లుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు సందర్భంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే బాధ్యత అన్ని పార్టీలు తీసుకోవాలని సూచించారు. దీన్నో రాజకీయ ఎత్తుగడగా ప్రభుత్వం చూడొద్దని సూచించారు. తమిళనాడు స్ఫూర్తితో పార్టీలను ప్రభుత్వం ముందుండి నడిపించాలని అన్నారు. శాసనసభలో ప్రవేశ పెట్టిన బీసీ బిల్లుపై మాజీ మంత్రి హరీష్‌రావు కూడా మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన బీసీ బిల్లును బీఆర్ఎస్ పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్టు తెలిపారు. చట్టం వచ్చే వరకు అన్ని విధాలుగా మద్దతు ఉంటుందని తేల్చి చెప్పారు. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చినప్పుడే ఆ వర్గాలు నిజంగా హ్యాపీగా ఫీల్ అవుతాయన్నారు. స్థానిక సంస్థల్లో, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 42 శాతం రిజర్వేషన్ ఫలితాలు అందినప్పుడు సంతోషపడతాయని అభిప్రాయపడ్డారు. ఆ ఫలితాలు వారికి అందాలని ఆకాంక్షించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లో డైరెక్టర్లలో బీసీలకు 50%రిజర్వేషన్ తెచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ కృషి చేసిందన్నారు. రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఏర్పాటు చేయడంతోపాటు పార్లమెంటులో పోరాటానికి కూడా బీఆర్ఎస్ పార్టీ కలిసి వస్తుందని హరీష్ ప్రకటించారు. ఈ బిల్లు పాస్ కావాలంటే ప్రతిపక్షంలో 100 మంది ఎంపీలు ఉన్నారని.. దీనిపై రాహుల్ గాంధీ గట్టిగా పూనుకంటే బిల్లు మద్దతు పొందుతుందన్నారు. మంగళవారం ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో మూడు అంశాలను చేర్చాలని బీఆర్ఎస్ పార్టీ తరపున హరీష్‌రావు సూచించారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని మొదటి డిమాండ్ చేశారు. బిల్లులో ఈ అంశం చేర్చడానికి ఢిల్లీ పర్మిషన్ అవసరం లేదన్నారు. ప్రభుత్వం అనుకుంటే మంగళవారం నుంచే రాష్ట్రంలో బీసీలకు 42% కాంట్రాక్టు పనుల్లో అవకాశం లభిస్తుందన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని క్యారీ ఫార్వర్డ్ విధానంలో అమలు చేయాలని హితవుపలికారు హరీష్. క్యారీ ఫార్వర్డ్ విధానంలో కేసీఆర్ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేశారని గుర్తు చేశారు. బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీకి సైతం వచ్చి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఆమోదం విషయం పార్లమెంట్ చేతిలో ఉంది కాబట్టి భేషజాలకు పోకుండా ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో బీసీ సబ్ ప్లాన్ చేర్చాలని సూచించారు. బడ్జెట్లో 20,000 కోట్ల రూపాయలు నిధులు పెట్టాలన్నారు.

## కృష్ణా నీరుకు కేంద్రం నో

ఈఏసీ సూచించింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై ఏవైనా అక్రమ నిర్మాణాలు జరిగినా, అవకతవకలు జరిగిన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనుమతులు పొందాలంటే ప్రాజెక్టు ప్రారంభ స్థితిపై మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. శ్రీశైలం నుంచి రోజుకు 3 టీఎంసీలు నీరు తరలించేలా ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టింది. తాగునీటి అవసరాలకు 797 అడుగుల స్థాయి నుంచి శ్రీశైలం నుంచి నీటిని ఎత్తిపోసేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు చేపట్టారు. ఆ నీటిని పోతిరెడ్డిపాడు దిగువన శ్రీశైలం కుడి కాలువలో పోసి అటు నుంచి చెన్నైకి ఇతర పథకాలకు తరలించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ ప్రాజెక్టుపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నైలో కేసు దాఖలు అయింది. తెలంగాణ సైతం ఈ కేసులో జోక్యం చేసుకుంది. ఈ ప్రాజెక్టులో డీపీఆర్ కన్నా ఎక్కువ పనులు జరిగాయని, పర్యావరణ శాఖ అడ్మిషన్ లేకుండా పనులు జరుగుతున్నాయని ఎన్జీటీ ఆదేశాలతో ఏర్పాటైన కేంద్ర కమిటీ నివేదిక ఇచ్చింది. అయితే ప్రాజెక్టు తెలుగు పర్మిషన్ అవసరం లేదని పేర్కొన్న ఏపీ ప్రభుత్వం రెండో దశ పనుల అనుమతికి దరఖాస్తు చేసింది. ఏపీ ప్రభుత్వం దరఖాస్తుల పరిశీలించిన పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. బీఆర్ఎస్ హయాంలో ఏపీ ప్రభుత్వం నీళ్లు తరలించుకుపోయిందని, తమ ప్రభుత్వం మాత్రం రాష్ట్ర రైతులు, ప్రజల ప్రయోజనాల కోసం కొట్లాడుతుందని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో కేంద్రం ఏపీ ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించడం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఇది తమ ఘనత అని చెప్పుకుంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేయడం ద్వారా ఏపీకి అన్యాయంగా నీళ్లు వెళ్లకుండా కేంద్రం అనుమతి ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్నారు. ప్రాజెక్టులో ఉల్లంఘటనలు జరిగాయని, ఇది కచ్చితంగా రాష్ట్ర రైతులకు ఊరట కలిగించే అంశం అన్నారు.

# ముదురుతున్న భాషా వివాదం

**దేశంలో భాషా వివాదం రాజకీయ రంగు పులుముకుంది. తమిళనాడులో ఎలాగైనా హిందీ అమలు జరగాల్సిందేనని కేంద్రం భావిస్తోంది. అయితే అందుకు అవకాశం లేదని, హిందీ భాషను అమలు చేసేదేలేదంటూ తమిళనాడు డీఎంకే సర్కార్ కరాకండిగా చెబుతోంది. దీంతో ఎటూ తేల్చుకోలేని అన్నాడీఎంకే సైతం కేంద్రం పెత్తనం ఏమిటనే వాయిస్ వినిపిస్తోంది. అయితే త్రి భాషా వివాదం రగులుతున్న సమయంలో అనూహ్యంగా గుగూల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ను ఇందులోకి లాగారు.**



భాషల రాజకీయ యుద్ధంలోకి పిచాయ్‌ను ఎందుకు తీసుకొచ్చారనేది ఇప్పుడు హాట్ టాఫిక్ గా మారింది. నియోజక వర్గాల పుర్విభజనతో పాటుగా త్రిభాషా విధానంపై తమిళనాడులో గత కొద్ది రోజులుగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ త్రిభాషా విధానంపై చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. పిఠాపురంలో శుక్రవారం జరిగిన పార్టీ ఆవిర్భావసభలో పవ న్ కల్యాణ్ మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం హిందీని కేంద్రం రాష్ట్రం పై బలవంతంగా రుద్దుతోందంటూ వ్యతిరేకించడాన్ని తప్పుబట్టారు. దక్షిణాదిపై కేంద్రం హిందీని బలవంతంగారుద్దుతున్నారని మాట్లాడుతున్న ప్పుడు తమిళ సినిమాలను హిందీలోకి డబ్బింగ్ ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు.

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై డీఎంకే కూడా ఘాటుగా స్పందించింది. భాషా విధానంపై తమిళనాడు వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారని పార్టీ అధికార ప్రతినిధి సయీద్ హఫీజుల్లా అన్నారు. వ్యక్తిగతంగా హిందీ, ఇతర భాషలను నేర్చుకోవడాన్ని తాము ఎన్నడూ అడ్డుకోలేదన్నా రు. ఆసక్తి ఉన్న వాళ్లు నేర్చుకోవడం కోసం ఇప్పటికే తమ రాష్ట్రంలో హిందీ ప్రచార సభలను నిర్వహిస్తున్నామన్న ఆయన అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఎన్ఈపీ, పీఎం శ్రీస్కూల్స్ వంటి విధానాలతో రాష్ట్ర ప్రజలపై హిందీ భాషను రుద్దడాన్నే తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. కాగా 1938 నుంచే తమిళనాడులో హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ద్విభాషా విధానాన్నే అమలు చేస్తామని ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో చట్టాన్ని కూడా అమలు చేసుకున్నామని మరో సీనియర్ నేత ఎళంగోవన్ అన్నారు.

1968లో బిల్లు ఆమోదం పొందినప్పుడు పవన్ కల్యాణ్ ఇంకా పుట్టి ఉండరని, తమిళ రాజకీయాలపై ఆయనకు అవగాహన లేకపోయి ఉండొచ్చంటూ కాస్త ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను సమర్థించేవారు, వ్యతిరేకించేవారు చేసే ప్రకటనలతో ఈ వివాదం మరిం త ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే స్టాలిన్ ప్రభుత్వం ఈ వివాదాన్ని మరింత రాజేసేలాగే కనిపిస్తోంది. బడ్జెట్ ప్రసంగం పాఠంపై రూపీ స్థానంలో తమిళ గుర్తును ఉం చడం తాజా మలుపు. ఈ చర్య ద్వారా స్టాలిన్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ నేతలను మరింత రెచ్చగొట్టినట్లయింది.

మరోవైపు నియోజక వర్గా ల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే అన్యాయం పై ఈ నెల 22న ఏర్పాటు చేసిన సదస్సుకు దక్షిణాదిలోని దాదాపు అన్ని పార్టీలు మద్దతు పలుకుతున్నాయి. ఇప్పటికే తెంగాణ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి పూర్తి మద్దతు ప్రకటించగా, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా మద్దతు తెలిపింది. తాజాగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ సమావేశానికి మద్దతు తెలిపారు. మరోవైపు ప్రతిపక్ష ఇండియా కూటమి భాగస్వామి అయిన డీఎంకే ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి తాము తప్పక హాజరవుతామని కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ప్రకటించారు. అన్నిటికి మించి ఒడిశాలో దాదాపు పాతికేళ్ల పాటు అధికారంలో కొనసాగిన, ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న బిజూ జనతాదళ్ కూడా ఈ సమావేశానికి హాజరవుతుండడం విశేషం.

ఈ సమావేశం ద్వారా స్టాలిన్ మరోసారి ప్రతిపక్షాలను ఒక్కతాటిపైకి తేవడంతో పాటు హిందీ వ్యతిరేక ఆందోళనలతో కలిపి వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకొంటున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క ఏపీ సీఎం, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం దీనిపై తన వైఖరిని స్పష్ట చేయకపోవడం గమనార్హం. ఎన్డీఏ కూటమి భాగస్వామిగా ఉండడమే అందుకు కారణంగా భావించవచ్చు. ఇంత గొడవ జరుగుతున్నా కేంద్రంలోని బీజేపీ నేతలు సన్నాయి నొక్కులతో సరిపెడుతున్నారే తప్ప ఈ రెండు ప్రధాన అంశాలపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వెనుక బీజేపీ పెద్దలకు అన్ని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మాదిరిగా తమిళనాడులో కూడా ఏదైనా రహస్య అజెండా ఉందేమోనన్న అనుమానాలు బలపడుతున్నాయి.

కేంద్రంపై పోరాటానికి తమిళ పార్టీలు ఎల్లప్పుడు ముందే ఉంటాయి. ముఖ్యంగా భాష విషయంలో అసలే వెనకడుగు వేయకపోగా.. హిందీ భాషను 1968 తమిళనాడులో ప్రవేశ పెట్టాలనుకుంటే అప్పుడు ఓ యుద్ధమే జరిగింది. తాజాగా కేంద్రం త్రి భాషా విధానాన్ని వ్యతిరేస్తూ తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా సమానికి సై అంటున్నారు. కానీ తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై మాత్రం.. హిందీ ఎందుకు కావాలో తెలుపుతూ సుందర్ పిచాయ్‌కి చెందిన ఓ వీడియోను నెట్టింట పోస్ట్ చేశారు.

పాఠశాలలో తాను హిందీని ఎలా నేర్చుకున్నానో అందులో ఆయన చెప్పుకొచ్చారు. తన ఎదుగుదలకు హిందీ కూడా ఓ కారణమని ఆ వీడియోలో చెప్పకనే చెప్పారు. టెక్ దిగ్గజం మూడు భాషలు నేర్చుకోగలిగితే, అదే అవకాశం రాష్ట్రంలోని అన్ని విద్యార్థులకు అందుబాటులో ఉండాలని అన్నామలై అన్నారు. మంత్రుల పిల్లలు, మనవరాళ్ళు పాఠశాలల్లో మూడు భాషలు నేర్చుకోవడానికి అనుమతిస్తూ.. ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులు మాత్రం రెండు భాషలు మాత్రమే నేర్చుకోవాలని బలవంతం చేయడం దారుణమని అన్నామలై ఆరోపించారు.

పార్టీని స్థాపించి డీఎంకేను పదేపదే వ్యతిరేకిస్తున్న నటుడు విజయ్ పార్టీ సహా.. తమిళనాడులోని ప్రధాన ప్రతిపక్షం డిఎంకే చిరకాల ప్రత్యర్థి అయిన అన్నాడీఎంకే కూడా డీఎంకే వాదనను బలపరుస్తోంది. తమిళులపై ఉచిత వ్యాఖ్యలు చేశారంటూ పార్లమెంటులో మోషన్ కూడా డీఎంకే దాఖలు చేయడంతో తమిళనాడు మొత్తం ఇపుడు ఇదే అంశంపై బీజేపీకి వ్యతిరేకంగా కౌంటర్ ఇస్తుంది. బీజేపీ మాత్రం ఇప్పటికి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే ప్రయత్నం చేయకపోవడంతో ఈ వివాదం ఎక్కడదాకా వెళుతుందనేది ఆసక్తికరంగా మారింది.

## నేతల బాగోతాలు బయిట పెడతా

రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. ఢిల్లీకి పంపే మూటల గురించి చెబుతున్నారని కామెంట్స్ చేశారాయన. బడ్జెట్ ఎప్పుడన్నది అప్పుడే కేటీఆర్ మరిచిపోయినట్టు ఉందని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. ఈనెల 19న సభలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ చిన్న లాజిక్‌ను ఆయన ఎలా మరిచిపోయారని కాంగ్రెస్ పార్టీ నుంచి సెటైర్లు పడిపోతున్నాయి. ఇక బీజేపీకాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ కామెంట్‌స్‌ను ఎందుకు ఖండించటం లేదన్నది ఆయన మాట. సహజంగానే పార్టీలో ఇలాంటివి జరుగుతాయని కొందరు నేతల మాట. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని, అమెరికాలో ఉన్నవాడు కామెంట్ చేస్తే, ఎలా శిక్షిస్తారనిఅన్నారు. దీనిపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎవరు, ఎంత సమయం గడిపేవారో మాకు అన్నీ తెలుసన్నారు కేటీఆర్. సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ కొందరు నేతలు ఉదయాన్నే బయటకు వెళ్తున్నారని చెప్పారు. పార్టీ నేతలపై విరుచుకు పడుతున్న రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా? అని అన్నారు. ఇక బీజేపీ నేతల బాగోతాలు తన దగ్గర ఉన్నాయని, పదేళ్ళు అధికారంలోకి ఉన్న మాకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే కాంగ్రెస్ పార్టీ ఎందుకు రియాక్ట్ కాలేదన్నది ఆయన మాటకాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు ఎమ్మెల్సీ కవిత. శాసనమండలి మీడియా పాయింట్‌లో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు మేనిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానంగా పోల్చారని, అవన్నీ అబద్ధమని మండలి సాక్షిగా బయటపడిందన్నారు. కల్యాణ మస్తు స్కీమ్ ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారని, ఆ పథకాన్ని ప్రవేశపెట్టే ఆలోచన లేదని సమాధానం చెప్పారని తెలిపారు. ఎన్నికలకు ముందు ఒక మాట, ఆ తర్వాత మరో మాట మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు.




## రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిపోతోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తున్నామని, పంప్డ్ స్టోరేజ్, ఫ్లోటింగ్ విద్యుత్ ప్రోత్సాహానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ. లక్ష కోట్ల మేర పెట్టుబడులకు సంస్థలతో ఎంవోయూలు ఉన్నాయన్నారు. కాలుష్య రహిత, తక్కువ ధరకు విద్యుదుత్పత్తికి దోహదం చేస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వినూత్న పరిష్కారాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరుల పెంపునకు క్లీన్ ఎనర్జీ పాలసీ2024ను ఆవిష్కరించారు .ఆ తర్వాత, ఈ లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్రం స్వతంత్ర పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు, తేలియాడే సౌరశక్తి, వ్యర్థాల నుండి శక్తి, గ్రీన్ హైడ్రోజన్ వంటి 2030 నాటికి 20 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి, 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారని భట్టి చెప్పారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ప్రోత్సహించడానికి పాలసీ తెచ్చామన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిపోతోందని తెలియజేశారు. ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తున్నామని, పంప్డ్ స్టోరేజ్, ఫ్లోటింగ్ విద్యుత్ ప్రోత్సాహానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ. లక్ష కోట్ల మేర పెట్టుబడులకు సంస్థలతో ఎంవోయూలు ఉన్నాయన్నారు. కాలుష్య రహిత, తక్కువ ధరకు విద్యుదుత్పత్తికి దోహదం చేస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## తప్పులు తెలుసుకుని పని చేస్తున్నాం

ఇప్పుడు ఆయన ఈ రెండు సందర్భాలలోనూ తాను చేసిన తప్పులేమిటో గుర్తించినట్లుగా మాట్లాడుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే.. పూర్తిగా పార్టీని నిర్లక్ష్యం చేసి.. పాలనపై దృష్టి పెడుతుందని అభివృద్ధి కోసమే పూర్తి సమయం కేటాయించడం వల్ల పార్టీ క్యాడర్ పై పట్టు కోల్పోవడం జరుగుతుందని చివరికి.. అది పార్టీ ఓటమికి కారణం అవుతుందని టీడీపీ నేతలు మొదటి నుంచీ చెబుతూ ఉంటారు ఇటీవల జిల్లాల పర్యటనలకు వెళ్తున్న చంద్రబాబు కూడా తెలుగుదేశం పార్టీని ఓవరూ ఓడించలేరని.. టీడీపీ కార్యకర్తలు అసంతృప్తికి గురై.. పార్టీ కోసం పని చేయకుండా ఉన్నప్పుడే పరాజయం ఎదురవుతుందని చెప్పారు. అయితే టీడీపీ కార్యకర్తలు పసుపు రక్తంతో ఉంటారని వేరే పార్టీకి వెళ్లరని చెప్పుకొచ్చారు. చంద్రబాబు మాటల్లో ఎంత నిజం ఉందో కానీ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శక్తివంచన లేకుండా పోరాడి సులువుగానే అధికారంలోకి వస్తుంది తెలుగుదేశం పార్టీ. కానీ అదికారంలో ఉన్నప్పుడు మాత్రం.. రాజకీయం పూర్తి స్థాయిలో చేయలేక తదుపరి ఎన్నికల్లో చదికిల పడుతుంది. ఒక్క 1994, 1999 ఎన్నికల్లో మాత్రమే టీడీపీ వరుస విజయాలు సాధించింది. ఆ తర్వాత అధికారం వస్తే ఐదేళ్లకు మళ్లీ కోల్పోతున్నారు. చంద్రబాబునాయుడు ఇప్పుడు తాను చేస్తున్న తప్పులేమిటో గమనించి ఉంటారని.. అందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని అంచనా వేస్తున్నారు. చంద్రబాబు తన తప్పులేమిటో గుర్తించారని.. ఇప్పుడు అలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటారిని భావిస్తున్నారు. పరిపాలనతోనే కాదు.. పార్టీ పరమైన అంసాల్లోనూ చంద్రబాబులో మార్పు రావాలని కోరుకుంటున్నారు. ఎన్నికలకు ముందు ఈ సారి పొలిటికల్ రూలింగ్ ఉంటుందని చెప్పారని అలాంటి రూల్ ప్రారంభించాలని కోరుకుంటున్నారు.

## రాజీవ్ యువ వికాసం

అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, పథకం ప్రధాన ఉద్దేశాలను విడమరిచి చెప్పారు. “నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలి. పారదర్శకంగా ఉండాలి. అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించిన ఈ పథకం ముందు ముందు మరింత పటిష్టంగా అమలు చేస్తాం. అర్హులైన యువతీ యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహించుకోవాలి. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించవచ్చు. ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. ఇవ్వగలిగిన చోట ఉద్యోగాలు ఇస్తున్నాం. అవకాశాలున్న చోట ఉపాధి కల్పిస్తున్నాం. నైపుణ్యాన్ని నేర్పించాల్సిన చోట వృత్తి నైపుణ్య శిక్షణనిస్తున్నాం. రాష్ట్రంలో 57 వేలకుపైగా ఉద్యోగాలు ఇవ్వడంలో ఎక్కడా చిన్న పొరపాటు జరక్కుండా పారదర్శకంగా భర్తీ చేశాం. 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు, 30 వేల టీచర్ల బదిలీల్లో ఎక్కడా చిన్న ఆరోపణ రాకుండా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి జరగని బదిలీల ప్రక్రియను పూర్తి చేశాం. రాష్ట్రంలో సమస్యలను ఒకటొకటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. గతంలో నచ్చితే నజరానా నచ్చకపోతే జురిమానా విధానం ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం అలాంటి విధానానికి స్వస్తి పలికి స్పష్టమైన, విధానపరమైన నిర్ణయాలతో పరిపాలనను ప్రక్షాళన చేస్తూ ఒక పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నాం” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

## అభివృద్ధి విషయంలో ఎవరు అడ్డుపడిన ఉపేక్షించేది లేదు

# మాకు ప్రజల శ్రేయస్సు ముఖ్యం

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**జయభేరి, ఎల్బీనగర్ :**

మన్సూరాబాద్ డివిజన్లోని సుమారు రూ. 60.00 లక్షల వ్యయంతో కూడిన సీ.సీ రోడ్డు, ఓపెన్ జిమ్ము సాంక్షన్ అయిన అభివృద్ధి పనులను పలు కాలనీల లో GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, వనపల్లి. శ్రీనివాస్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు, సభ్యులతో కలిసి ప్రజలు కట్టిన టాక్స్ల తో వచ్చిన అభివృద్ధి పనులను శంకుస్థాపన.. ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేశారు. సరస్వతి నగర్ కాలనీ రూ. 18.00లక్షలు సి.సి రోడ్డు, వీరన్న గుట్ట సిసి రోడ్డు రూ. 10.50 లక్షలు, పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్ రూ.10.00 లక్షలు. విజయనగర్ కాలనీ వాటర్ స్ట్రాగేషన్ పాయింట్ రూ. 21.50 లక్షలుతో సి.సి రోడ్డు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. ఈరోజు మేము రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజా నాయకుడిగా చేసిన అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా మీరు ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరించిన శైలికి, సమయం చెప్పు,స్థలం చెప్పు అక్కడ శంకుస్థాపన ఎలా చేస్తావో చూస్తాం, అని దమ్ముందా,ధైర్యం ఉందా అని రెచ్చగొట్టే మాటల ధోరణితో కుటిల రాజకీయాలను చేసే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యేకి, ఎమ్మెల్యే అనుచరులకే సబ్బుమని తెలియజేసుకుంటూ, మేము ప్రజలు కడుతున్న టాక్స్ లతో వచ్చిన శాంక్షన్ లను కాలనీవాసులతో కలిసి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేసుకోవడం జరిగింది.

ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన ముందు రోజు ప్రోటోకాల్ పాటించకుండా ఉదయం 8:00 గంటలకు కాలనీవాసులకు సమాచారం ఇచ్చి, స్థానిక కార్పొరేటర్ అయినటువంటి నాకు సమాచారం లేటుగా ఇవ్వడంతో పాటు ప్రోటోకాల్ ను ఉల్లంఘించి. మీరు ఒకరిగా వెళ్లి శంకుస్థాపన చేసి కాలనీవాసులకు, పత్రిక మిత్రులకు నాకు సమాచారం ఇచ్చారని మీరు చెప్పినది నిజం కాదా..? మేము ఈ రోజ సరస్వతి నగర్ కాలనీలో ప్రజాసామ్యబద్ధంగా కాలనీ ప్రజలతో కలిసి శంకుస్థాపనలు చేస్తుంటే బీఆర్ఎస్ కార్యకర్తలు,రౌడీల వచ్చి దాడులు చేసేందుకు ప్రేరేపించింది మీరు కాదా ఎమ్మెల్యే గారు..?, డివిజన్ లో ప్రజలు కడుతున్న టాక్స్ లతో అభివృద్ధి చేసేందుకు మేము కష్టపడి నిధులు తెచ్చుకుంటే ఆయన ఇయాల మమ్మల్ని పక్కన పెట్టి శంకుస్థాపనలు చేస్తూ చిల్లరగా వ్యవహరించేది నిజం కాదా..? ప్రజా సమస్యలను గాలికి వదిలేసి చిల్లర రాజకీయాలు చేయకుండా, ఇకనైనా ఎమ్మెల్యే గారు తమ తీరును మార్చుకుంటే ప్రజా క్షేత్రంలో గౌరవం ఉంటుందని అన్నారు. ఇంకా డివిజన్లో మరో ఆరు నెలల్లో 100% గా పనులను పూర్తి చేసి ఈ పనులకు శాంక్షన్లు ఇచి సహకరించిన ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్, GHMC మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జిహెచ్ఎంసి కమిషనర్ కి ప్రతి ఒక్క సర్కిల్ అధికారులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధర్మ రావు, నరసింహ యాదవ్, కడారి యాదగిరి, రోహిత్ పరంకుశం, కోటయ్య, M.రవి, బిజెపి డివిజన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి, రామేశ్వర్, ఆదినారాయణ, కొండల్ రెడ్డి, యాంజల జగన్, కృష్ణ రెడ్డి, శ్రీధర్ గౌడ్, బాలాజీ నాయుడు, లింగ చారి, సాయి రామ్ గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, రమేష్ చారి, నక్క సాయి దీప్, చంద్రశేఖర్ రెడ్డి, రమణ గౌడ్, సోమనాథ్, మోహన్ రెడ్డి, జయ తేజ, K.మాధవి, మంగ రెడ్డి, సంపత్ గౌడ్, రోహిత్ రెడ్డి, గోపి, పుట్ట, వెంకట్, సిద్దు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పైడిమాంబ ఆలయం వద్ద భారీ అన్నసమారాధన

**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం అయ్యిన పరవాడలో గ్రామ ఇలావేళపు పైడిమాంబ అమ్మవారి రెండవ మంగళవారం మారువారం పండగ సందర్బంగా ఆలయం వద్ద సినిమాహాల్ జంక్షన్లో వ్యాపారవేత్తలు సహాయ సకారాలతో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేసున్నట్టు నిర్వాహకులు తెలియజేసారు.ఈ సందర్బంగా గ్రామంలో ప్రజలు అందరూ విచ్చేసి అన్న సమారాధన కార్యక్రమం విజయవంతం చేసి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించాలని కార్యక్రమ నిర్వహణ ప్రతినిధులు తెలియజేసారు.అమ్మవారి ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసిన సినిమాహాల్ జంక్షన్ వ్యాపారావేత్తలకు పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

## ఆలియాబాద్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన ఏడీఈ



**జయభేరి, శామీర్‌పేట, మార్చి 17 :**

కరెంట్ కోతలపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని ఆలియాబాద్‌లో ఉన్న సెక్టార్ సబ్‌స్టేషన్‌ను ఏడీఈ అశోక్ రావు, ఏఈ వెంటకనారాయణ సందర్శించారు. సబ్‌స్టేషన్ కరెంట్ పోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఏడీఈ అశోక్ రావు మాట్లాడుతూ ఆలియాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలోని సంపన్‌బోల్ సబ్‌స్టేషన్ 33కేవీ లైన్‌పై రెండు పక్షులు వాలి మృతి చెందిన కారణంగా ఆలియాబాద్ సబ్‌స్టేషన్‌లోని జంపర్(పాంథర్ క్లాంప్) తెగిపోయిందన్నారు. ఈ జంపర్‌లోనే లాల్‌గడీమలక్‌పేట సబ్‌స్టేషన్ 33కేవీ లైన్ కనెక్షన్ ఉందని చెప్పారు. మరమ్మతులు నిర్వహించే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎల్‌సీ తీసుకున్నామని తెలిపారు. దీంతో ఆలియాబాద్ సెక్షన్ పరిధిలోని సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ అంతరాయం ఏర్పడిందని చెప్పారు. ప్రజలు, వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడం కోసం విద్యుత్ శాఖ ద్వారా మేడ్చల్ డీఈఈ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఆయన అన్నారు. ఆలియాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 40 కిలో మీటర్ల మేర విద్యుత్ లైన్లు ఉండటం వల్ల సమస్యను గుర్తించి, పరిష్కరించడానికి కొంత సమయం పట్టిందని చెప్పారు. విద్యుత్ అంతరాయం, విద్యుత్ సమస్యలపై ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా ఏడీఈ 8332872885, ఆలియాబాద్ ఏఈ 9440813165 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## ఎస్సీ వర్గీకరణ జరిగితేనే

# ఉద్యోగ నియామకాలు

- గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి
- ముప్పై ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం మంద కృష్ణ మాదిగ త్యాగానికి నిలువెత్తు నిదర్శనం
- ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల బతుకుల్లో వెలుగులు
- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ
- ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు మైసరాములు మాదిగ




**జయభేరి, గజ్వేల్, మర్చి 17 :**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తన జీవితాన్ని త్యాగం చేసి రాజకీయ పార్టీలు ఆఫర్ చేసిన పదవులు, టికెట్లు తీసుకోకుండా స్వతంత్రంగా ఉండి ఎన్నో కష్టాలు, నష్టాలు ఎదుర్కొని మాదిగల కోసం రాజీపడకుండా పోరాటం చేయడం వల్లనే ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందని దాని వల్లనే ఎస్సీ వర్గీకరణ స్వప్నం సాకారం అవుతుందని ఎస్సీ వర్గీకరణ మాదిగల 70 ఏళ్ల ఆకాంక్ష అని అన్నారు. వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. కావున ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని దెబ్బతీయాలని పాలకులు ఎన్నో కుట్రలు చేసిన వాటన్నిటినీ ఛేదించి ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ కాపాడుకున్నారని అన్నారు. కొంతమంది జాతి ద్రోహులు ఇప్పటికీ పాలకులు విదుల్చితున్న ఎంగిలి మెతుకులకు ఆశపడి మంద కృష్ణ మాదిగ మీద విమర్శలు చేస్తున్నారని అన్నారు. జాతి ద్రోహులకు మాదిగ జాతే సమాధానం చెప్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో బిల్లు ఆమోదించి తక్షణమే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగే మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జగదేవ్పూర్ మండల అధ్యక్షులు మాసంపల్లి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్ మాదిగ, కొమ్ము నవీన్ మాదిగ, మాసపాక యాదగిరి మాదిగ, నాగరాజ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# నమ్మి ఓట్లేసిన ప్రజలను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీ

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**జయభేరి, గజ్వేల్, మర్చి 17 :**



నమ్మించి ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ డీఎన్ఏ లోనే ఉందని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన పలువురికి వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో మంజూరు అయిన చెక్కులను మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అందచేశారు. చాకలి విజయ 15000, గురుమూర్తి 22500, బలమని 16500, గొడుగు మోహన్ 12000, తోట జగదీశ్వర్ 54000, బోయిని కనకయ్య 27000, కుమ్మరి మల్లయ్య 17000 వీరందరికి కలిసి సుమారు లక్ష అరవై నాలుగు వేల రూపాయల చెక్కులను అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసి 420 రోజులు గడిచిన ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని రేపు మపు అంటూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నేరవేరని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. నమ్మి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లేస్తే పట్టించుకోవడం మానేసిందన్నారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా ఇలా ప్రతి విషయంలో నాన్చివేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. క్యాబినేట్ లోని సీఎం, మంత్రులు చెప్పే మాటలు ఒకరికి ఒకరికీ సంబంధం ఉండదని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ వాళ్ల అధికారిక ట్విట్టర్ అకౌంట్ లో ఫాంహౌజ్ పాలన కావాలా.. ప్రజా పాలన కావాలా అని పోల్ పెడిత్ యావత్ ప్రజలు కేసీఆర్ పాలనే కావాలన్నారు. ఇచ్చిన 6 గ్యారెంటీలు నేరవేర్చని కాంగ్రెస్ పార్టీ 7 వ గ్యారెంటీగా నిర్బంధ పాలన సాగిస్తుందన్నారు. సర్కార్ ను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు, కేసుల పేరుతో వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. జనవరి 26న ఆర్భాటంగా 4 పథకాలు అమలు అని చెప్పి చావు కబురు చల్లగా చెప్పినట్లు ఇప్పట్లో అమలు చేయడం సాధ్యం కాదని ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ 10 ఏళ్ల కాలంలో అప్పులు చేసిన దాదాపు తెలంగాణ రాష్టానికి లక్షల కోట్ల సంపదను సృషించిందని.. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో వేల కోట్ల అప్పు చేసి ఒక్క నూతన ప్రాజెక్టు ,కానీ పథకాలు ప్రారంబించలేదన్నారు. కమీషన్లు తీసుకుంటూ అప్పులు తెచ్చి కాంట్రాక్టర్ల జేబులు నింపుతుందన్నారు. రేవంత్ రెడ్డికి ఈ రాష్ట్రం మీద ఎటువంటి ప్రేమ లేదని రాష్ట్ర అభివృద్ధిని ప్రజలు చేతిలో పెట్టారనే సోయి లేకుండా, కేవలం కుటుంబ ఆస్తులను, బంధు మిత్రుల ఆస్తులను పెంచుకోవడంలో ఆయన పరిపాలన సాగుతుంది.

పరిపాలన పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరికీ అవగాహన లేదు, కనీసం సమీక్ష చేసే నాథుడే లేడు. పైగా ఏదైనా సమస్య వస్తే పరిష్కరించే తెలివి లేక ప్రతిపక్షాలపై చిల్లర మాటలు మాట్లాడుతూ డైవర్షన్ చేయడం ఆనవాయితీగా మారిందని అన్నారు. ఇప్పటికైనా విమర్శలు మాని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో శ్రద్ధ పెట్టాలని లేని యెడల ప్రజా క్షేత్రంలో మీకు ఏ అవకాశం వచ్చినా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతుబందు సమితి మాజీ మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, నాయకులు కుంట కిష్టారెడ్డి, రాములు గౌడ్, రమేష్,ఎర్ర భూపతి,మంద నరేష్, కనకయ్య, నర్సింహారెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మున్సిపల్ లో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా యాదవ సంఘం మరియు మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రతిక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (RTA)మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊదండపురం సత్యనారాయణ డైరెక్టర్లు రేగు రాజు, దుర్గం శివశంకర్, మాజీ కౌన్సిలర్లు కౌడె మహేష్, చాప రాజు, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, జాకెట్ దేవా, బత్తుల శివ కుమార్, శామీర్పేట్ కట మైసమ్మ దేవాలయం చైర్మన్ మహేందర్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి, దుర్గం వెంకటేష్, నడికోపు రంజిత్, మేడ్చల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్, వేముల రంజిత్ రెడ్డి, సీనియర్ నాయకులు, అనుబంధ సంస్థల అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండల విద్యాధికారి కార్యాలయం ప్రారంభం




**జయభేరి, మేడిపల్లి, మార్చి 17 :**

మేడిపల్లి మండల విద్యాధికారి నూతన కార్యాలయాన్ని సోమవారం ఎంఈఓ జి. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈ ఓ ను మండల పిఆర్ టియుటి ఎస్ అధ్యక్షులు ఇ.వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. అనిల్ కుమార్, పెద్ది దామోదర్ లు శాలువాతో సత్కరించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. విద్యా సంస్థలు, విద్యార్థులకు అందుబాటులో ఉండేందుకు కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండేందుకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత

- గజ్వేల్ కస్తూర్బా పాఠశాలలో 35 ప్యాడ్లు, నెంటూర్ ప్రభుత్వ పాఠశాలలో 55 అందజేత



**జయభేరి, గజ్వేల్, మర్చి 17 :**

గజ్వేల్ మండలంలోని కస్తూర్బా పాఠశాలలో, మరియు వర్గల్ మండలం నెంటూర్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల దృష్ట్యా నెంటూరు గ్రామానికి చెందిన కిచ్చుగారి స్వామి, కిచ్చుగారి పాండు ఆధ్వర్యంలో విద్యార్థుల సౌకర్యార్థం 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్ ల వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది., విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకర్షించారు. రాబోవు రోజుల్లో సేవా దృక్పథంతో తమ వంతుగా పేద విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకొస్తానన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



**జయభేరి, వర్గల్, మర్చి 17 :**

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రెవెన్యూ డివిజనల్ అధికారి, గజ్వేల్ డివిజన్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం దేవస్థాన కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తూ స్వామివారి దర్శనం ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వర్గల్ తహసిల్దార్,గౌరారం ఎస్సై, ఎలక్ట్రిసిటీ ఏఈ గౌరారం, మిషన్ భగీరథ ఏఈ, ఇరిగేషన్ ఏఈ ,ఎంపీఓ వర్గల్, పంచాయతీ సెక్రెటరీ నాచారం ,వేలూరు, అనంతగిరి పల్లె, మెడికల్ ఆఫీసర్ వర్గల్, ఫైర్ ఆఫీసర్ గజ్వేల్, ఆర్ఐ వర్గల్, మరియు దేవస్థాన కార్యనిర్వాణాధికారి సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా ఆర్డీవో స్వామివారిని దర్శించుకున్నారు వారికి స్వామి వారి శేష వస్త్రం మరియు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## నీటి సంపులో పడి వ్యక్తి మృతి

జయభేరి, ములుగు, మర్చి 17 :

ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు నెలల క్రితం ఒక వ్యక్తి మిస్సింగ్ కంప్లయింట్ నమోదు చేశారు.ఒక వ్యక్తి పాత ఇనుప సామానులు మొదలైనవి ఏరుకుంటూ HP పెట్రోల్ బంకు కి అవతల గల ఒక నిర్మాణంలో ఉన్న ఒక పరిశ్రమలోకి వెళ్ళాడు. కాగా అక్కడ ఉన్న నీటి గుంతలో పడి మరణించినాడు. ములుగు పోలీస్ స్టేషన్ కు వచ్చిన సమాచారం ప్రకారం సోమవారం మధ్యాహ సమయంలో నిర్మాణ దశలో ఉన్న పరిశ్రమలో ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని సమాచారం రావడంతో ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకున్నారు. చనిపోయిన వ్యక్తి ములుగు మండలం తానేదార్ పల్లి గ్రామానికి చెందిన జామకాయల నర్సింలు గా గుర్తించారు. నమోదు చేసిన కేసు ప్రకారం దర్యాప్తు ప్రారంభించారు. అలాగే మృతదేహానికి తల లేదంటూ సోషల్ మీడియాలో వచ్చిన వదంతులను నమ్మవద్దని సూచించారు.

## అమెరికా పర్యటన సందర్భంగా ఆత్మీయ వీడికోలు సన్మానం



జయభేరి, దేవరకొండ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ యూనిట్ ఆడిటర్ వనం బుచ్చయ్యవసంత దంపతులు ఆరు మాసములు అమెరికా పర్యటనకు వెళ్లుచున్న సందర్భంగా వారిని శాలువ, పుష్పగుచ్ఛముతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ మీ దంపతుల అమెరికా పర్యటన దిగ్విజయంగా పూర్తిచేసుకొని రావాలని, పెన్షనర్స్ సంఘంనకు అవసరమైన కెమెరా అక్కడనుండి తెచ్చి అందజేయాలని కోరినారు. సన్మాన గ్రహిత మాట్లాడుతూ తప్పక వీలైతే తెస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్,ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి,కార్యవర్గం సభ్యులు మోటమర్రి పురుషోత్తం,ముసిని వీరయ్య, గుమ్మడవల్లి కోటయ్య ,కడారి బలరాములు, అలంపల్లి శ్రీనివాసులు, మహమ్మద్ మౌలానా, బొల్లెద్దు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



జయభేరి, కోదాడ :

కోదాడ మండలం యర్రవరం గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన కాకి షణ్ముఖ రావు కుటుంబనికి తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్ మిత్ర బృందం, మరియు గ్రామంలోని కొంతమంది పెద్దలు ఆర్థిక సహాయాన్ని సేకరించారు. గ్రామ యువకులు సోమవారం మృతుని కుటుంబ సభ్యులకు 47, 100 అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించిన వ్యక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెండెం వెంకట్రాం గౌడ్, మామిడి కిషోర్, బాలేబోయిన ఉపేందర్ ఉన్నారు.

## సిసి రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన



జయభేరి, కోదాడ :

అనంతగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి ఆదేశాల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఐదు లక్షల రూపాయల సీసీ రహదారి నిర్మాణా పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలో 19 గ్రామ పంచాయతీలలో ఒక్క కోటి రూపాయలు సిసి నిర్మాణ పనులకు మంజూరు చేసిన కోదాడ శాసనసభ్యురాలుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మొదటిగా అనంతగిరి నుండి శంకుస్థాపనలు చేయడం చాలా సంతోషకరంగా ఉందని చెప్పారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో అన్ని రహదారుల పనులు పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డేగ కొండయ్య, కొండపల్లి వాసు, గ్రామ శాఖ అధ్యక్షులు నకరికంటి సత్యానందం, అంతయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండు లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

- బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అండగా కెసిఆర్
- బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోసం ప్రమాద బీమా లాంటి సౌకర్యాన్ని కల్పించారు
- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

జయభేరి, గజ్వేల్, మర్చి 17 :



గత కొన్ని రోజుల క్రితం కుకునూరు పల్లి మండల కేంద్రంనికి చెందిన మూస్కాల నర్సింలు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. మృతునికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నుండి మంజూరైన 2 లక్షల చెక్కును మృతుని కొడుకు లింగంకు కుటుంబ సభ్యులకు అందజేసిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని, పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఒక్క గజ్వేల్ నియోజకవర్గంలోనే దాదాపు 97,500 సభ్యత్వాలు కలిగి ఉన్న పార్టీ అని అన్నారు. ఒక గజ్వేల్ నియోజకవర్గం లోనే దాదాపు ఇప్పటివరకు 382 మంది కార్యకర్తలు వివిధ ప్రమాదాలలో చనిపోవడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు దాదాపు 7 కోట్ల 64 లక్షల రూపాయలు ప్రమాద బీమా నుండి ఇప్పటివరకు అందించడం జరిగిందన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోసం ప్రమాద బీమా లాంటి సౌకర్యాన్ని కల్పించారన్నారు. భారతదేశంలోని ఏ పార్టీ కూడా కార్యకర్తల కోసం ఇలాంటి సౌకర్యాన్ని కల్పించలేదన్నారు. కార్యకర్తను కంటికి రెప్పల బి ఆర్ ఎస్ పార్టీ కాపాడుకుంటుందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో అధికారం మనదే అని ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని తెలిపారు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పథకాల అమలుకు నిరంతరం ప్రశ్నిస్తూ ఉండాలని కాంగ్రెస్ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలను పిలుపునిచ్చారు. అబద్ధాలు చెప్పి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ హామీల అమలులో విఫలమై రోజుకు ఒక డ్రామా తో రాజకీయ లబ్ధి పొందుతుందని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యమేలుతుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన ప్రజలు విసుగు చెందారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. కొండపాక మండలం కుకునూరుపల్లి మండల రైతాంగం గానికి వెంటనే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. తపస్పల్లి నుండి సాగునీరు రాక పంటలు ఎండిపోతున్న ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన నిరసనలు తెలిపిన కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్న చూపండి తెలిపారు. రైతులకు రైతు భరోసా రాక పూర్తిస్థాయిలో రుణమాఫీ కాక సకాలంలో ఎరువులు అందక రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేశారని తెలిపారు చదువుకున్న నిరుద్యోగ యువతులకు 2500 ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. చదువుతున్న విద్యార్థినిలకు స్కూటీలు పంపిణీ చేయడంలో విఫలమయ్యారని తెలిపారు, పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వడంలో విఫలమయ్యారని తెలిపారు, వృద్ధులకు ఒంటరి మహిళలకు 4 వేల పెన్షన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతూ మోసం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ఎంపీపీల ఫోరం ఉపాధ్యక్షులు దేవి రవీందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మాజీ మెంబర్ కోల సద్గుణ, మాజీ సర్పంచులు కోల శ్రీనివాస్, మహిపాల్, కో ఆప్షన్ మెంబర్ హాజీ, కుక్కునూరు పల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్ల మైలయ్య నాయకులు అహ్మద్, శంకర్, సంపత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# గంగా భవాని.. లింగమంతుల స్వామి అనుగ్రహం పొందాలి

- ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

జయభేరి, పీ ఏ పల్లి :



ప్రతి ఒక్కరు గంగా భవాని,లింగమంతుల స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పిఏపల్లి గ్రామంలో గంగా భవాని,లింగమంతుల స్వామి జాతర సందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ గంగా భవాని,లింగమంతుల దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,అర్వపల్లి నర్సింహా, మద సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్,వంగల కృష్ణరెడ్డి,రాయనబోయిన శ్రీను, ఎర్ర యాదగిరి, రమావత్ దామోదర్,గొర్ల శ్రీను,బొడ్డుపల్లీ కృష్ణ, బొల్లిగొర్లకొండల్ యాదవ్,బోగది కృష్ణరెడ్డి,పెర్ల రవి,వెంకన్న,నర్సింహ, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి

- మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జయభేరి, కొండమల్లేపల్లి :



యువత స్వయం శక్తితో ఎదగాలి అని మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. కొండమల్లేపల్లి మండలం చింత కుంట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్తీక్ స్వాతిక్ ప్యూరి ఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రభుత్వం యువతను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్, కేసాని లింగా రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తులిసిరామ్, యువ నాయకులు ఇస్లావత్ అభిషేక్ నాయక్, రమావత్ రమేష్ నాయక్, కావాటి వెంకటేష్, పంది హరికృష్ణ,పిల్లి పరమేశ్, ఎటెల్లి రాంబాబు, షేక్ ఇస్మాయిల్, తరి గోవర్ధన్, కొమ్ము ఉదయ్, కొర్ర బీమా,జిగ్రు భావోజి తదితరులు పాల్గొన్నారు.

# గడివాములు దగం లక్ష రూపాయల ఆస్తి నష్టం

జయభేరి, దేవరకొండ :





దేవరకొండ మండలం లోని మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీ నందు రోడ్డు వెంట ఉన్న రైతుల గడ్డి వాములు దగ్ధం. భారీగా మంటలు అంటుకొని రైతుల పైపు లైను గడ్డి వాములు పూర్తిగా కాలి బూడిద అవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ అక్కడికి చేరుకొని ఫైర్ సిబ్బంది, పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది.

దేవరకొండ ఫైర్ సిబ్బంది అప్రమత్తం ఐ మంటలను అదుపులో తీసుకున్నారు. ఘటన స్థలానికి చేరుకొని రైతుల వివరాలు వాటిల్లిన నష్టం పై దర్యాప్తు చేసిన దేవరకొండ ఎంపీడీఓ డానియల్, పంచాయతీ సెక్రటరీ పరిశీలించినారు 60 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ తెలియజేసినారు.



## నిర్వాసితులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నిధులు విడుదల చేయాలి

- సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్

జయభేరి, గజ్వేల్, మర్చి 17 :

మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తగినన్ని నిధులు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ప్రకటన చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేసినారు మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం ముంపునకు గురైన గ్రామాల ప్రజలు గజ్వేల్ లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమస్యలతో సతమతమవుతున్నారని ఇప్పటికి ప్యాకేజీలు, నష్ట పరిహారాలు, ఇండ్లు ప్లాట్లు రాక ఎదురు చూస్తున్నారని వచ్చిన వారికి కొందరికి రిజిస్ట్రేషన్లు కాక ఎదురు చూస్తున్నారని అంతేకాకుండా ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతులైన రోడ్లు, బడి, గుడి నిర్మాణాలు ఇప్పటికీ పూర్తి కాలేదు అన్నారు అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స కేంద్రాలు లేక ఇబ్బంది పడుతున్నారని వీటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తగినన్ని నిధులు విడుదల చేసి వారిని ఆదుకునే విధంగా ప్రకటన చేయాలని అన్నారు. గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాసితులకు అనేక హామీలు ఇచ్చి పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. నిర్వాసితులు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న సందర్భంలో గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నిర్వాసితుల పక్షాన సమస్యల పరిష్కారం కోసం ఏటిగడ్డ కిష్టాపూర్ లో దీక్షలో కూర్చొని నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసినారు ప్రస్తుతం వారే అధికారంలో ఉన్నందున గతంలో మాట్లాడిన మాటలను గుర్తు చేసుకొని తక్షణమే నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు 18 ఏళ్లు నిండిన యువతి యువకులకు, 60 సంవత్సరాలు దాటిన ఒంటరి వృద్ధులకు ప్యాకేజీలు రాకపోవడంతో నిర్వాసితులు కోర్టుకు వెళ్లి ప్యాకేజీలు ఇవ్వాలని తీర్పు తెచ్చుకుంటే వాటిని గత ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు నిర్వాసితుల పక్షాన అధికారులు నిర్లక్ష్యం చేసినందుకు వారిని కోర్టు మందలించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇటీవల ఏటిగడ్డ కిష్టాపూర్, వేములగట్ తదితర గ్రామాలకు సంబంధించిన ఒంటరి మహిళలు, పురుషులు మరోసారి న్యాయం కోసం కోర్టుకు వెళ్లడంతో వారిని కుటుంబము గా గుర్తించి ప్యాకేజీలు, పునరావాస పథకాలు అమలు చేయాలని కోర్టు వారు తీర్పు ఇచ్చినారు ఈ తీర్పును అమలు చేయడంలో గౌరవ ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని నిర్వాసితుల పక్షాన కోరుతున్నామన్నారు అమలు చేయలేని పక్షంలో ప్రజా కోర్టులో భవిష్యత్తులో శిక్ష తప్పదని హెచ్చరించారు.

## మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో ఇద్దరు నిందితులకు 2 నెలల జైలు శిక్ష

జయభేరి, జగిత్యాల:

మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో ఇద్దరు నిందితులకు 2 నెలల జైలు శిక్ష, ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ సోమవారం జిల్లా జడ్జి నీలిమ తీర్పునిచ్చారు.జిల్లా లోని మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పీట్ల సూరి( 21), కొమిరి నరేష్ (20) అనే ఇద్దరు యువకులు మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో నిందితులకు 2 నెలల జైలు శిక్ష , ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి నీలిమ తీర్పునిచ్చారు.



# వేసవిలో వినోదాల జల్లు

ఇటీవల విడుదలైన 'కోర్ట్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు ప్రియదర్శి. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకుడు. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 18న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే చిత్రమిదని, ఆద్యంతం చక్కటి హాస్యంతో మెప్పిస్తుందని, ఇటీవల విడుదలైన టీజర్‌లో సారంగపాణి ప్రపంచాన్ని ఆవిష్కరించామని నిర్మాత పేర్కొన్నారు. వేసవిలో వినోదాల జల్లులా ప్రేక్షకుల్ని మెప్పించే చిత్రమిదని దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. రూప కొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వివేక్‌సాగర్, రచనదర్శకత్వం: మోహనకృష్ణ ఇంద్రగంటి.

# '12ఏ రైల్వే కాలనీ'లో ఏం జరిగింది?



గత కొన్నేళ్లుగా వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకొని ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న హీరో అల్లరి నరేష్ మరో యూనిక్ కాన్సెప్ట్ తో రాబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రానికి '12ఏ రైల్వే కాలనీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'పొలిమేర' ఫేమ్ డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. శ్రీనివాసా చిట్టూరి నిర్మాత. సోమవారం టైటిల్‌తో పాటు టీజర్‌ను విడుదల చేశారు. అల్లరి నరేష్ ఓ కిటీకి దగ్గర నిల్చొని దీర్ఘాలోచనలో కనిపిస్తున్న సన్నివేశంతో ఆరంభమైన టీజర్ ఉత్కంఠను పంచింది. కొంతమందికి మాత్రమే ఆత్మలు ఎందుకు కనిపిస్తాయి? జరగబోయే అతీంద్రియ సంఘటనల వెనక ఎలాంటి కారణం ఉంటుందనే ప్రశ్నలతో టీజర్ ఆసక్తికరంగా సాగింది. చివరగా అల్లరి నరేష్ ఒక వ్యక్తిని చంపి నవ్వుతుండటం ఆయన పాత్రపై మరింత ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసేలా ఉంది. ఈ వేసవిలో చిత్రాన్ని విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: పవన్‌కుమార్, కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు, షోరన్నర్: డాక్టర్ అనిల్ విశ్వనాథ్, దర్శకత్వం: నాని కాసరగడ్డ.



# ఈ వయ్యారి సొగసుకి దాసోహం..

కేతిక శర్మ ఒక భారతీయ చలనచిత్ర నటి, ఆమె ప్రధానంగా తెలుగు చిత్రాలలో కనిపిస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలకు సోషల్ మీడియాలో తెగ లైక్స్ వస్తున్నయి. మీరు కూడా వీటిని ఒక్కసారి చుడండి. 24 డిసెంబర్ 1995న భారతదేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ కేతిక శర్మ. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని లా మార్టినియర్ బాలికల పాఠశాలలో స్కూలింగ్ విద్యను పూర్తిచేసింది ఈ ముద్దుగుమ్మ. ఢిల్లీ నగరంలో ఉన్న మిరాండా హౌస్, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో తన గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది ఈ అందాల తార. చదువు పూర్తయ్యాక మోడలింగ్ లో తన కెరీర్ ను ప్రారంభించింది ఈ వయ్యారి. పలు బ్రాండ్ల ప్రకటనల్లో కనిపించింది. తన డబ్‌స్మాష్ వీడియో క్లిప్‌ల కారణంగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దింతో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అయింది. 2021లో ఆకాష్ పూరికి జోడిగా రొమాంటిక్ అనే ఓ టాలీవుడ్ సినిమాతో చలనచిత్ర అరంగేట్రం చేసింది ఈ వయ్యారి భామ. తర్వాత లక్ష్య, రంగ రంగ వైభవంగా అనే చిత్రాల్లో హీరోయిన్ గా చేసింది. అయితే ఈ రెండు చిత్రాలు ఆకట్టుకోలేకపోయాయి. పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో వచ్చిన బ్రో సినిమాలో కథానాయకిగా కనిపించింది. దీనికి పాజిటివ్ టాక్ వచ్చింది. ప్రస్తుతం శ్రీవిష్ణుకి జోడిగా #సింగల్ సినిమాలో నటిస్తుంది. అలాగే నితిన్ రాబిన్‌హుడ్‌లో స్పెషల్ సాంగ్‌లో అలరించనుంది.



# స్పీడ్ పెంచిన డ్రాగన్ బ్యూటీ..

ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ ఆడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ చిన్నదాని పేరే వినిపిస్తుంది.
సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగు పెట్టనుందని తెలుస్తుంది.
గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరో తెలుగు సినిమాలోనూ నటిస్తుందని అంటున్నారు. డ్రాగన్ సినిమా పుణ్యమా అని కయాదు లోహర్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది.
ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది. రెగ్యులర్ గా ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా బ్లాక్ కలర్ చీరలో కొన్ని ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలు వైరల్ గా మారాయి.




# ఛావా సరికొత్త రికార్డ్..

## ఏకంగా పుష్ప 2, బాహుబలి 2 రికార్డ్స్ ని బ్రేక్ చేసిందిగా..!

ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీని ముద్దుగా ఛావా అని పిలిచేవారు. ఛావా అంటే సింహం పిల్ల అని అర్థం కాగా, శివాజీ సింహం అయితే.. ఆయన కుమారుడు సింహం పిల్ల 'ఛావా' అని పేరు. అయితే ఛావా ఒక పేరు కాదు, ఒక ఎమోషన్. ఛావా పేరుతో బాలీవుడ్‌లో తెరకెక్కిన ఈ సినిమా బాలీవుడ్‌లో రికార్డులు చెరిపేస్తుంది. చారిత్రక చిత్రాల్లో సరికొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేసింది. హిందీలో విడుదలైన మూడు వారాల తర్వాత తెలుగులో విడుదలైన తర్వాత కూడా ఈ మూవీకి జనాలు నీరాజనాలు పలుకుతున్నారు. వీక్ డేస్ లో నెమ్మదించినప్పటికీ వారాంతం వస్తే చాలు ఈ మూవీకి జనాలు క్యూ కడుతున్నారు. ఆలస్యంగా రిలీజైనప్పటికీ ఛావా తెలుగు వెర్షన్ పదిహేను కోట్లను దాటేసింది. ఒకవేళ కోర్ట్ కనక దూకుడుగా లేకపోయి ఉంటే ఛావా సినిమా పాతిక కోట్లు సులువుగా లాగించేది.ఇప్పటి వరకు ఈ చిత్రం 700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టగా, ఐదో వీకెండ్‌లో మరో 22 కోట్లు జోడించుకుని సరికొత్త రికార్డును క్రియేట్ చేసింది. ఐదో వీకెండ్‌లో దూసుకుపోతున్న ఛావా 'పుష్ప 2' పేరిట ఉన్న రికార్డ్‌ని బ్రేక్ చేసింది. అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 చిత్రం ఐదో వీకెండ్‌లో 14 కోట్ల వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇప్పుడు అదే రికార్డును ఛావా దాటేసింది. బాహుబలి 2 విషయానికి వస్తే ఈ మూవీ ఐదో వీకెండ్‌లోనూ అదరగొట్టి అప్పట్లో 8.5 కోట్ల వసూళ్లు సాధించి సరికొత్త రికార్డ్ సృష్టించింది. మరోవైపు ఇదే లిస్ట్‌లో 'స్త్రీ 2' కూడా ఉంది. ఈ చిత్రం ఐదో వీకెండ్‌లో 16 కోట్ల వసూళ్లు సాధించి మంచి హిట్‌గా నిలిచింది. మొత్తంగా చూస్తే, హిందీ మార్కెట్‌లో ఐదో వీకెండ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్ 5 సినిమాలలో ఛావా రూ.22 కోట్లుతో తొలి స్థానంలో ఉంది. రెండో స్థానంలో స్త్రీ 2 16 కోట్లు మూడో స్థానంలో పుష్ప 2: ది రూల్ - 14 కోట్లు , నాలుగో స్థానంలో యూరి - 12.50 కోట్లు ఐదో స్థానంలో బాహుబలి 2 - 8.5 కోట్లు నిలిచాయి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com